నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 7 : గ్రేటర్ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం సూర్యకుటీర్, వెస్ట్ సిటీలో నిర్వహిస్తున్న నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలకు అందజేసేందుకు పండ్లు, పూల మొక్కలు పెంచాలన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు నుంచి వచ్చే పొగ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హెచ్‌వో రమేశ్ ఉన్నారు.

వీసీలో పాల్గొన్న కమిషనర్..

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి తార ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంపు కార్యాలయం నుంచి బల్దియా కమిషనర్ పాల్గొన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో సంయుక్త సహకారంతో దేశంలోని వరంగల్, విజయనగరం, కోర్బా, భోపాల్, భువనేశ్వర్, ఇటానగర్, బుర్ద్వాన్, నాగ్‌పూర్ నగరాలను అమృత్ 2.0లో ఎంపిక చేసిన విషయాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి తార గుర్తుచేశారు. వరంగల్ నగరంలోని జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి రీచార్జ్ ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఈఈలు రవికుమార్, సంతోష్‌బాబు, డీఈలు రంగారావు, రాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్‌రెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్‌రెడ్డి

నయీంనగర్, ఫిబ్రవరి 7 : ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్‌రెడ్డి అన్నారు. బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. 317జీవో వల్ల ఉపాధ్యాయులను స్థానిక జిల్లాల నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ చేసినప్పుడు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎవరూ పట్టించుకోలేదని, దీంతో 20మంది ఉపాధ్యాయులు గుండెపోటుతో మరణించారని గుర్తు చేశారు. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో పోటీ చేస్తున్నానని, మొదటి ప్రాధాన్యతా ఓటు తనకే వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో నాగేశ్వరరావు, గోపాల్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా అందని వేతనాలు

ఇబ్బందులు పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్లు

నడికూడ, ఫిబ్రవరి 7 : జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితి, ఎంపీడీవో కార్యాలయాల్లో పని చేస్తున్న 51 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు 4 నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని నడికూడ ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్లు ఆపరేటర్లు సాగర్, ఆసిఫ్ తెలిపారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, అప్పులు చేయాల్సి వస్తున్నదని, ప్రభుత్వం వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

CHANGE OF NAME

★I, **MOHAMMED SALEEM BURAHAN** (Old Name) S/0.**MOHAMMED BURAHANODDIN**, R/o.H.No.4-9, Opp:ZP School, Madikonda (V) Kaziptet (M) Hanumakonda Dist-506142 T.S, have Changed my name from **MOHAMMED SALEEM BURAHAN to MOHAMMAD SALEEM**(New Name)for all purposes.
NTW-6551

CHANGE OF NAME

I **BAIRI RAVI CHANDRA**, S/o. AGAIAH GOUD, Aged 36 yrs, Occu: Pvt. Employee, R/o. H.No. 2-9-157/1/A, Road No.25, Vikas Nagar, Hanamkonda, Hanumakonda Dist. My daughter name Changed from **BAIRI KALAHARI PRIYA** D/o. **BAIRI RAVI CHANDRA**, to **BAIRI SREEVALLI** D/o. **BAIRI RAVI CHANDRA**,for all purposes.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నాలుగు షట్టర్లకు అద్దె టెండర్లు ఖరారు

- **భారీగా కోట్ చేసిన టెండర్‌దారులు**
- **జడ్పీకి పెరగనున్న ఆదాయం**

టెండర్ ఓపెన్ చేస్తున్న జడ్పీ అధికారులు

హనుమకొండ, ఫిబ్రవరి 7 : ఇంతకాలం నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న జిల్లా పరిషత్‌కు ఆ కష్టాలు తీరనున్నాయి. జిల్లా యంత్రాంగం తీసుకున్న నిర్ణయంతో ఆదాయం పెరగనుంది. జడ్పీ ఆధీనంలో ఉన్న షట్టర్లకు అద్దె టెండర్లు ఖరారయ్యాయి. సుబేదారిలోని మెయిన్‌రోడ్డుపై ఉన్న షెట్టర్లకు టెండర్ దారులు భారీ మొత్తంలో కోడ్ చేశారని, జూలై వాడ వైపు ఉన్న షెట్టర్లకు మాత్రం టెండర్ దారులు మొగ్గు చూపలేదని తెలిసింది. జిల్లా పరిషత్ ఆధీనంలో మొత్తం 14 షటర్లు, జడ్పీ ఆవరణలో క్యాంటీన్ ఉంది. ఈ షట్టర్ల ద్వారాఆదాయ వనరులు పెంచుకోవాలని ఆలోచించిన జడ్పీ అధికారులు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బహిరంగ మార్కెట్‌లో మెయిన్ రోడ్డుపై ఉంటే ప్రైవేట్ షట్టర్ల నెల వారీ అద్దెలు ఎలా ఉన్నాయి.. జడ్పీ షట్టర్లలో ఉన్న వారు చెల్లిస్తున్న అద్దెలు ఎంత ఉన్నాయో తెలుసుకోవాలని సూచించారు. అద్దెల్లో భారీగా వ్యత్యాసం ఉన్నట్లు కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. జడ్పీ అధికారులతో సమావేశమైన కలెక్టర్ ప్రస్తుతం ఉన్నవారిక ఒక అవకాశం ఇస్తూ అద్దెలు పెంచాలని లేకపోతే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అధికారులు వారికి నోటీసులు జారీ చేయగా, ఎలాంటి స్పందన రాక పోవడంతో టెండర్లు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 6వ తేదీన మెయిన్‌రోడ్డు వైపు ఉన్న నాలుగు షట్టర్లకు 25 టెండర్ దరఖాస్తులు రాగా, జూలైవాడ వైపు ఉన్న మూడింటిలో ఒక దానికి ప్రభుత్వం ధరకు తక్కువగా కోడ్ చేసినట్లు తెలిసింది. అలాగే మెయిన్‌రోడ్డు వైపు పైన ఉన్న రెండు షట్టర్లకు టెండర్ దరఖాస్తులు రాలేదు. శుక్రవారం జడ్పీ ఆవరణలో అధికారులు టెండర్ ఓపెన్ చేశారు. మెయిన్‌రోడ్డు వైపు ఉన్న నాలుగు షట్టర్లను అత్యధికంగా కోడ్ చేసిన వారికి కేటాయించినట్లు అధికారులు తెలిపారు. 4వ షెట్టర్‌ను నర్సింహారావు రూ. 27,500లకు, వెంకటేశ్వర్‌రావు 5వ షెట్టర్‌ను రూ.30,567లకు, 6వ షెట్టర్‌ను 35,516లకు, 7వ షెట్టర్‌ను అనుపమ రూ. 28,025 నెలవారీ అద్దె ప్రకారం కేటాయించినట్లు తెలిపారు.

మండల సమాఖ్యను సందర్శించిన ప్రతినిధులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 7 : భారత మండల సమాఖ్యను శుక్రవారం లడక్ ప్రాంత ప్రతినిధులు 18మంది సందర్శించారు. భారత మండల సమాఖ్య రెండు సార్లు జాతీయ అవార్డు తీసుకున్నట్లు అడిషనల్ డీఆర్డీవో సుధీర్ తెలిపారు. అనంతరం ఆర్‌జీబీ అధ్యక్షురాలు పోలు రజిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇసంపల్లి శ్రీనివాస్, సోమ వెంకట్రావ్, బేతి యాదగిరి ట్రైనర్స్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో డీపీఎం అనిల్, ఏపీఎం దేవానంద్ పాల్గొన్నారు.

నిట్‌లో పూర్వ విద్యార్థుల సమావేశం

నయీంనగర్, ఫిబ్రవరి 7 : వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 1970-75 సంవత్సర బ్యాచ్ విద్యార్థులు నిట్‌లోని బోస్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సుమారు 40 మంది హాజరయ్యారు. ఐదు దశాబ్దాల్లో వారు సాధించిన విజయాలను పంచుకున్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

మడికొండ, ఫిబ్రవరి 7 : విద్యార్థులు ఉత్తమ అలవాట్లతో లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు కజాంపురం దామోదర్ అన్నారు. గ్రేటర్ 63వ డివిజన్ సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు సంస్కార వికాస శిక్షణ ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, టీచర్ ఫాతిమా థామస్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కొండబత్తిని రాజేందర్, మార్క రవీందర్‌గౌడ్, తాడూరి లక్ష్మీనారాయణ, గంటి సాంబయ్య పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా సంస్కృతి వేడుకలు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 7 : ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కళాశాలలో జాతీయ స్థాయి స్టూడెంట్స్ కల్చరల్ కార్నివాల్ సంస్కృతి -25 వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా సినీ దర్శకుడు వెంకీ అట్లూరి, ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు హైదరాబాద్‌కు చెందిన అక్షర్ బ్యాండ్ సింగర్‌లు పాటలు పాడి ఆహుతులను ఊర్రూతలూగించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, కిట్స్ పాలక మండలి సభ్యుడు, ఏకశిల సొసైటీ సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి, ప్రొఫెసర్లు శ్రీలత, నర్సింహారావు, అసోసియేట్ ప్రొఫెసర్ ప్రకభాకరాచారి పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలి

వరంగల్, ఫిబ్రవరి 7 : పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహరించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. శుక్రవారం హంటర్ రోడ్డులోని కాసం ఫ్యాషన్స్ ఆస్తి పన్ను బకాయి రూ. 11,09,164 చెక్కును బల్దియా అధికారులకు అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర పరిధిలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు తమ ఆస్తి పన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఆర్వో షహజాదీబేగం, ఆర్ఐ లింగమూర్తి పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 : గ్రామాల్లో రానున్న వేసవిలో నీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ సీఈ సురేశ్‌కుమార్, ఎస్ఈ మల్లేశ్, డీఈఈ మధుకుమార్ సూచించారు. శుక్రవారం నీరుకుళ్ల, పెంచికల్‌పేట గ్రామాల్లో మంచినీటి బావులు, వాటర్ ట్యాంకులు, చేతి పంపులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన నీరు అందించాలని సూచించారు. ఏఈ రంజిత్, పంచాయతీ కార్యదర్శులు బుచ్చిరెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

కుట్రలు చేసి బీసీ జనాభా తగ్గించారు

శాయంపేట, ఫిబ్రవరి 7 : బీసీ జనాభాను కావాలనే కుట్రలు చేసి తగ్గించారని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక నాయకుడు దామెరకొండ కొమరయ్య అన్నారు. శాయంపేటలో శుక్రవారం బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన కులగణన సర్వేలో బీసీలను తగ్గించి 46 శాతంగా చూపిస్తున్నారని ఆరోపించారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దయితదని ఓసీల జనాభాను 15 శాతానికి పెంచుకున్నారన్నారు. 46 శాతాన్ని 130 కులాల బీసీలు ఎవరూ ఒప్పుకోవడం లేదన్నారు. రెడ్డి మంత్రులు కుట్ర చేసి సర్వే సరిగ్గా చేయలేదన్నారు. పెండ్యాల సంపత్, శ్రీనివాస్, నర్సయ్య, చిరంజీవి, రాకేశ్, మహేందర్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, రమేశ్, సాంబయ్య పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ఆత్మకూరు/సుబేదారి, ఫిబ్రవరి 7 : కొత్తగట్టు గ్రామానికి చెందిన గంప సాంబయ్య జాతీయ రహదారి పక్కన హోటల్‌లో గుట్కాలు విక్రయిస్తుండగా శుక్రవారం పట్టుకున్నట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. రూ.2,780 విలువైన గుట్కాలు స్వాధీనం చేసుకొని సాంబయ్యపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు హనుమకొండ పరిధిలోని లష్కర్ బజార్‌లో ఎండీ జహీద్ నుంచి రూ. 13,260 విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

24 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

సుబేదారి/హసన్‌పర్తి , ఫిబ్రవరి 7 : టాస్క్‌ఫోర్స్ పోలీసులు హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని న్యూ రాయపురలో రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం శివరాత్రి మల్లమ్మ ఇంట్లో సోదా చేసి అక్రమంగా నిల్వ చేసిన 7క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. అలాగే హసన్‌పర్తి మండలంలోని మల్లారెడ్డి పల్లె నుంచి కంతాత్మకూరుకు తరలిస్తున్న 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని హసన్‌పర్తి ఎస్సై శీలం రవి పట్టుకున్నారు. కమాలాపూర్‌కు చెందిన డ్రైవర్ మౌటం ప్రభాకర్ చుట్టుపక్కల గ్రామాల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తూ ఉంటాడు. రేషన్ బియ్యం, టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసి అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

సుబేదారి, ఫిబ్రవరి 7 : ఇంతేజార్‌గంజ్ పరిధిలోని రౌడీషీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. శుక్రవారం సుబేదారిలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి 11మంది రౌడీషీటర్లను పిలిపించి మాట్లాడారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కమలాపూర్ మార్కెట్‌కు నిధుల మంజూరు

కమలాపూర్, పిబ్రవరి 7 : కమలాపూర్ వ్యవసాయ మార్కెట్‌కు నిధులు మంజూరైనట్లు చైర్మన్ తౌటం ఝాన్సీ శుక్రవారం తెలిపారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలో సబ్ మార్కెట్ యార్డుగా ఉన్న కమలాపూర్‌కు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ నుంచి రూ.1.50కోట్లు రాగా, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న చెక్కు అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు కృష్ణ, శ్రీధర్, శివకృష్ణ, భిక్షపతి పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

హరిలాల్(ఫైల్)

వేలేరు, ఫిబ్రవరి 7 : అప్పుల బాధతో తీవ్ర మనస్తాపానికి గురై వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వేలేరు ఎస్సై అజ్మీరా సురేశ్ తెలిపారు. ఎర్రబెల్లి గ్రామానికి చెందిన నునావత్ హరిలాల్‌కు ఇద్దరు కూమారులు ఉన్నారు. వారి లో ఒకరు కరీంనగర్‌లో డ్రైవర్‌గా పని చేస్తుండగా, మరొకరు హైదరాబాద్‌లో చదువుకుంటున్నాడు. కాగా, హరిలాల్ భార్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. వైద్య ఖర్చులకు సూమారు రూ.10లక్షలు ఖర్చు కాగా అప్పులు ఎలా తీర్చాలో తెలియక బాధపడుతూ శుక్రవారం ఇంట్లో ఉరేసుకొన్నాడు. కుమారుడు కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నడికూడ పాఠశాల తనిఖీ

నడికూడ, ఫిబ్రవరి 7 : మండలంలోని నడికూడ, రాయపర్తి ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం డీఈవో వాసంతి తనిఖీ చేశారు. గ్రంథాలయం, ప్రయోగశాల, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం దొంతుల శ్రీనివాస్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాడవీధుల నిర్మాణ పనుల పరిశీలన

వరంగల్, ఫిబ్రవరి 7 : భద్రకాళీ దేవాయం చుట్టూ నిర్మిస్తున్న మాడవీధుల పనుల పురోగతిని శుక్రవారం అధికారుల బృందం పరిశీలించింది. ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులతో వారు చర్చించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండు రంగారావు, కుడా ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

దామెర, ఫిబ్రవరి 7 : దామెర-కొత్తపేట క్రాస్ రోడ్డులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలసముద్రం)ను జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, జడ్జి క్షమాదేశ్ పాండే శుక్రవారం సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు గజ్జి, తామర, వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారనే విషయంపై జడ్జి ఆరా తీశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యంపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో దామెర పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, సీపీవో సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో కల్పన, డాక్టర్ మంజుల, ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్ మండలం ప్రకటించాలని రాస్తారోకో

మూడో రోజూ ఆగని నిరసనలు

ఉప్పల్‌లో మూడోరోజు రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులు

కమలాపూర్, పిబ్రవరి 7 : అన్ని అర్హతలున్న ఉప్పల్ మేజర్ పంచాయతీని మండలంగా ప్రకటించాలని మూడోరోజు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. శుక్రవారం పరకాల-హుజూరాబాద్ నాలుగు లైన్ల రహదారి భీంపల్లి క్రాస్ రోడ్డు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతువేదిక, బాలికల వసతి గృహం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గ్రామంలో విశాలమైన రహదారులు, రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు నాలుగు లైన్ల రహదారి, వారసంత, సేద తీరేందుకు పబ్లిక్ పార్కు, దక్షిణ, ఉత్తర భారతదేశాన్ని కలిపే ప్రధాన రైలు మార్గం, పరకాల-హుజూరాబాద్ ప్రధాన రహదారి ఉండడంతో రవాణా సౌకర్యం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కరీంనగర్, హనుమకొండ జిల్లాల సరిహద్దు కావడం నిత్యం ఉప్పల్ రైల్వేస్టేషన్ నుంచి వేలాది మంది సింగరేణి ప్రాంతాలైన రామగుండం, మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లితో పాటు కాగజ్‌నగర్, హైదరాబాద్, జనగామ, భువనగిరి, కాజీపేట పట్టణాలకు రైలు ప్రయాణం చేస్తుంటారని, గ్రామంలో ఏడు వేలకు పైగా ఓటర్లు, పదివేలకు పైగా జనాభా ఉన్నదన్నారు. భీంపల్లి, కన్నూరు, కొత్తపల్లి, గుండేడు, దేశరాజ్‌పల్లి, కానిపర్తి, శంభునిపల్లి, ఉప్పలపల్లి గ్రామాలతో మండల ఏర్పాటుకు అనువుగా ఉన్నప్పటికీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం ప్రకటించేవరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు ధర్నా విరమింపజేశారు. ఏసీపీ తిరుమల్ గ్రామానికి చేరుకుని శాంతియుతంగా నిరసనలు తెలపాలని ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చూడాలని నాయకులకు సూచించారు. మాజీ జడ్పీటీసీ నవీన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సంపత్‌రావు, రాణాప్రతాప్, ముండెద్దుల రాజమౌళి, కొనుపుల రాంచందర్, సరిగొమ్ముల రాజ్‌కుమార్, తుర్పాటి భాస్కర్, పుల్ల అద్భుతరావు, నద్దునూరి ప్రసాద్, పుల్గం రాజు, భూమారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర/ఐనవోలు/హసన్‌పర్తి, ఫిబ్రవరి 7 : దామెర, ఐనవోలు, హసన్‌పర్తి మండలాల్లోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ సౌమ్య నాయక్, ఏఈలు గుర్రం రమేశ్, సురేశ్‌కుమార్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. దామెరలో సబ్‌స్టేషన్ పరిధిలోని ఓగులాపురం, దామెర, దమ్మన్నపేట, ముస్త్యాలపల్లి, తక్కళ్లపహాడ్, ల్యాదెళ్ల, వెంకటాపురం, సింగరాజుపల్లి గ్రామాల్లో ఉదయం 9 నుంచి 11గంటల వరకు, ఐనవోలు సబ్‌స్టేషన్ పరిధిలోని సింగారం, ఐనవోలు, పున్నేలు, ఒంటిమామిడిపల్లి, నాగపురం గ్రామాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, గర్మిళ్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉడుతగూడెం, గర్మిళ్లపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు, చింతగట్టు, ఎల్లాపూర్, దేవన్నపేట, మల్లారెడ్డిపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే చింతగట్టు సబ్‌స్టేషన్‌లో కొత్తగా బ్రేకర్ చార్జ్ చేశామని, భీమారం, ఎర్రగట్టుగుట్ట పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గుతున్నట్లు ఏడీఈ అశోక్, ఏఈ సత్యనారాయణ తెలిపారు.

భూ వివాదంలో ఎస్సై కొట్టాడని బాధితుడి ఆరోపణ

వారెంట్ విషయంలో కోర్టులో ప్రవేశపెట్టినట్లు పోలీసుల వెల్లడి

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 7 : మండలంలోని దండేపల్లికి చెందిన గడ్డం రఘు భూ వివాదంలో పోలీసులు స్టేషన్‌కు పిలిపించి కొట్టారని ఆరోపిస్తూ వీడియో విడుదల చేయగా, ఆ వీడియో విషయంలో ఎలాంటి నిజం లేదని కోర్టు వారెంట్ విషయంలో అతడిని పిలిపించి కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎల్కతుర్తి పోలీసులు స్పష్టం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. దండేపల్లికి చెందిన గడ్డం రఘు వీడియోలో మాట్లాడుతూ.. బుధవారం ఇద్దరు పోలీసులు తమ ఇంటికి వచ్చి భూ వివాదం విషయంలో ఎస్సై రమ్మన్నాడని చెప్పి ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చితక బాదారని ఆరోపించాడు. పోలీసులు చితక బాదడంతో స్పృహ తప్పి పడిపోయానని, తర్వాత తనను సివిల్ ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకెళ్లారన్నాడు. కొట్టిన విషయం కోర్టులో చెప్పొద్దని బెదిరించాడని ఆరోపించాడు. నా భూమి ఆక్రమించుకున్న పామెర రవీందర్‌రావు, కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వీడియో విడుదల చేశాడు. అయితే ఈ వీడియో గమనించిన ఎల్కతుర్తి పోలీసులు స్వయంగా ఇదే వీడియోను ప్రజలకు విడుదల చేశారు. ఇందులో ఎంతమాత్రం నిజం లేదని, ఇదే భూ విషయంలో కోర్టు వారెంట్‌పై పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కోర్టులో ప్రవేశపెట్టామే.. తప్పా కొట్టలేదని, కావాలనే ఇలాంటి తప్పుడు వీడియోలు రఘు విడుదల చేస్తున్నాడని ఎస్సై ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన